# విజయానికి ప్రతీక విజయదశమి

- దసరా వేడుకల్లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- ఆదిలాబాద్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే జోగు రామన్న



ఆదిలాబాద్‌రూరల్ : దస్నాపూర్ మైదానంలో జరిగిన రావణసూరుడి ప్రతిమ దహనానికి తరలివచ్చిన భక్తులు

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 24 : చెడుపై మంచి విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను ప్రజలు జరుపుకుంటారని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. స్థానిక బంగల్‌పేట్ కాలనీలోని మహాలక్ష్మీ అమ్మ వారి ఆలయ పరిసరాల్లో సోమవారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణాసూరుడి ప్రతిమ దహన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట బంగల్‌పేట్ అమ్మ వారికి పూజలు చేశారు. అనంతరం శమీ చెట్టుకు పూజలు నిర్వహించారు. అక్కడే ఏర్పాటు చేసిన భారీ రావణాసూరుడి ప్రతిమను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయదశమి పండుగ అందరి కుటుంబాల్లో విజయం చేకూర్చాలని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, కౌన్సిలర్ బిట్లింగ్ నవీన్, నరేందర్ ఆలయ చైర్మన్ గంగాధర్, కోటగిరి అశోక్, అయ్యన్నగారి భూమయ్య, పతికె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే**

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 24 : జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ మైదానంలో హిందూ సమాజ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి శోభాయాత్ర దసరా మైదానానికి చేరుకుంది. ఇక్కడ రావణాసూరుడి ప్రతిమను దహనం చేశారు. దీనికి ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న రామన్న ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ప్రతి ఒకరూ సన్మార్గంలో నడవాలని సూచించారు. అంతకుముందు ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వా దాలతో జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతులు రావాలని ఆకాంక్షించారు.



ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- ఇంటింటికీ తిరిగి..
- అందరిని పలకరిస్తూ.. బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి ఎన్నికల ప్రచారం

భైంసాటౌన్, అక్టోబర్ 24 : ముథోల్ నియోజకవర్గాన్ని రూ. వెయ్యి కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేశానని, మరోసారి గెలిపిస్తే మరింత సేవ, అభివృద్ధి చేస్తానని ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సిరాల గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను పూలమాల శాలువాతో సన్మానించారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలే ఎన్నికల అస్త్రాలు అని గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఒంటరి మహిళ, వితంతు పెన్షన్‌లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలతో ఎంతో లబ్ధిచేకూరుస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో తెలంగాణ భవితకు సోపానమని పేర్కొన్నారు. ఇంటింటా ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యేకు జనం నుంచి భారీ స్పందన లభించింది. మహిళలు మంగళహారతులతో ఇంట్లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అంటే తమ కుటుంబ సభ్యుడిలా అని భారీ మెజార్టీతో గెలిపించుకుం టామని భరోసా నిచ్చారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సతీశ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యం రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- వంద మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన నాయకులతో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

సోన్, అక్టోబర్ 24 : బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లలో తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన సుమారు వంద మంది కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి బంగారు తెలంగాణ సాధ్యం కావాలంటే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలుపాలని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాద విజయశేఖర్, ఆకుల రమేశ్, కుమ్మరి గంగన్న, కర్రొల్ల చిన్నయ్య, కొప్పుల నర్సయ్య, కొప్పుల కృష్ణ, మాలేపు నితీన్, అంబకంటి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత నిమజ్జనం



బోరిగాంలో గుస్సాడీ డప్పు వాయిస్తున్న అల్లోల దివ్యారెడ్డి

సారంగాపూర్, అక్టోబర్ 24 : జామ్, సారంగాపూర్, చించోలి (బీ), ఆలూర్, ధని, కౌట్ల(మా), స్వర్ణ, అడెల్లి తదితర గ్రామాల్లో సోమవారం దుర్గామాత నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుర్గామాత విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. దుర్గామాత నిమజ్జనం సందర్భంగా చిన్నారులు, యువతులు, మహిళలు కోలాటాలు, డీజే చప్పుళ్ల మధ్య ద్వారా నృత్యాలు చేశారు. అనంతరం ఆయా మండపాల నిర్వాహకులు స్థానిక చెరువుల్లో దుర్గామాతలను నిమజ్జనం చేశారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కోడలు అల్లోల దివ్యారెడ్డి ఆయా గ్రామాల్లో నిమజ్జన వేడుకల్లో పాల్గొన్ని గుస్సాడీ నృత్యం చేశారు. ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కుమారి అశ్రుతరెడ్డి, అడెల్లి ఆలయ కమిటీ చైర్మన్ అయిటి చందు తదితరులు పాల్గొన్నారు.

# హిమ'శిఖరా'న బీఆర్ఎస్ జెండా రెపరెపలు



ఫ్లెక్సీని ప్రదర్శిస్తున్న సుద్దాల మహిపాల్

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 24 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం సూర్జాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఖానాపూర్ మండల శాఖ యూత్ ఉపాధ్యక్షుడు సుద్దాల మహిపాల్ హిమాలయాల్లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేశాడు. ఆరు రోజుల యాత్రలో భాగంగా మహిపాల్ గత గురువారం వెళ్లాడు. ఉత్తరఖండ్ రాష్ట్రంలోని గౌరికొండ గ్రామం నుంచి సుమారు కాలినడకన 30 కిలోమీటర్లు నడిచి మంగళవారం కేదారినాథ్ ఆలయానికి చేరుకున్నాడు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ ఏర్పడాలని, ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ అధిక మెజార్టీతో గెలవాలని శివుడికి పూజలు చేశాడు. కేదారినాథ్ ఆలయం వద్ద, మంచు పర్వతంపై సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఫొటోలతో కూడిన ఫ్లెక్సీని ప్రదర్శించాడు.

# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో యువకుల చేరిక



ఎదులాపురం : పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే జోగు రామన్న

ఎదులాపురం, అక్టోబర్ 24 : సామాజిక మాధ్యమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తున్న పలువురు యువకులు ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే జోగు రామన్నకే తమ మద్దతు ఉంటుందని యువకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్‌లో చేరారు. యువకులమంతా ఎమ్మెల్యే నాయకత్వాన్ని బలపరుస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నంబర్ వన్ నిలిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వెసి గెలిపించా లన్నారు. పార్టీలో చేరిన వారు సాబీర్ పటేల్, జునైద్ అహ్మద్, నదీమ్, షాహిద్, అఫ్రోజ్, పలువురు యువకులు ఉన్నారు.

**బహుమతులు అందజేత**

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 24 : వినాయక నవరాత్రుల సందర్భంగా ఆదిలాబాద్‌లో ప్రతి ష్ఠించిన పలు గణేశ్ మండపాలకు హిందూ సమాజ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఆదిలాబాద్‌లోని నటరాజ్ థియేటర్ చౌరస్తాలోని శ్రీ యువ శక్తి యూత్ గణేశ్ మండలి వారు 45 సంవత్సరాలుగా వినాయక విగ్రహ స్థాపన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున, దసరా వేడుకల సందర్భంగా ఆదిలాబాద్ లోని దసరా మైదానంలో సోమవారం ఎమ్మెల్యే జోగు రామన్న, సమితి అధ్యక్షుడు హను మాండ్లు ఉత్తమ వినాయక మండలి అవార్డును సభ్యులకు అందజేశారు. కార్యక్ర మం లో యువ శక్తి యూత్ గౌరవాధ్యక్షుడు బండారి సతీశ్, సీహెచ్ కార్తీక్, సాయి, అజంత్, సుగత్ కుమార్, రమణ పాల్గొన్నారు.